www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

**మియాపూర్ అమరవీరుల ఆశయాలకు కొనసాగిస్తూ దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం**



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 365 | శుక్రవారం | 25 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### మోదీ పాలనలో సేఫ్‌గా
## ఉంటుందని భావించాం

**ఉగ్రదాడిలో మరణించిన మధుసూదన్ భార్య**



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పర్యాటక స్వర్గధామం కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి తీవ్ర విషాదాన్ని నింపింది. పహల్గాంలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో కావలికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో ఆయనతోనే ఉన్న భార్య, ఆ భయానక క్షణాలను, ఉగ్రవాదుల క్రూరత్వాన్ని కన్నీటిపర్యంతమవుతూ వివరించారు. మోదీ హయాంలో కశ్మీర్ సురక్షితంగా ఉంటుందనే నమ్మకంతోనే తాము విహారయాత్రకు వెళ్లామని, కానీ ఇంతటి దారుణం జరుగుతుందని ఊహించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

2

### భారత్ దెబ్బకు పాక్ స్టాక్
## మార్కెట్లు అతలాకుతలం




తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌తో కుదుర్చుకున్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేసింది. అటారీలోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను మూసివేసింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషేధించింది. దీని కింద గతంలో ఇచ్చిన వీసాలూ రద్దు చేసింది. భారత్‌లోని పాక్ హైకమిషన్‌లో ఉన్న సైనిక, వాయు, నౌకాదళ సలహాదారులు వారం రోజుల్లో దేశం వీడాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో భారత్ సైతం ఇస్లామాబాద్‌లో ఉన్న త్రివిధ దళాల సలహాదారుల్ని ఉపసంహరించుకుంటుందని వెల్లడించింది. ఇరు వైపులా దౌత్య

2

## ఖాళీ అవుతున్న కశ్మీరం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దారుణ ఉగ్రదాడి నేపథ్యంలో కశ్మీర్‌లోని పర్యాటక స్థలాలన్నీ ఖాళీ అవుతున్నాయి. వివిధ ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన వేలాది మంది పర్యాటకులు భయంతో వెనుదిరుగుతున్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత కేవలం ఆరు గంటల్లోనే 3,337 మంది విమానాల్లో శ్రీనగ ర్‌ను వీడినట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. రద్దీ దృష్ట్యా అదనపు విమానాలను అందుబాటులోకి తెచ్చామని, విమానాశ్రయంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించామని తెలిపారు. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించామని, అన్ని సంస్థలు ఇప్పటికే టికెట్ల క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ చార్జీలను రద్దు

2

# ఉగ్రవాదులను ఎక్కడున్నా
# వదిలిపెట్టను



- ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- పహల్గామ్‌లో ఉగ్రవాదుల పాశవిక దాడిపై నేరుగా స్పందించిన మోదీ
- బిహార్‌లో జరిగిన ఓ ప్రజా కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని
- ఉగ్రవాదులను వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని తీవ్ర హెచ్చరిక



తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన పాశవిక ఉగ్రదాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న శక్తులకు ఊహకు కూడా అందని రీతిలో కఠిన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బిహార్‌లో జరిగిన ఓ బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని మోదీ పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై తొలిసారిగా నేరుగా స్పందించి, కీలక వ్యాఖ్యలు

2

### కేంద్ర ప్రభుత్వ వైఖరిని
## తప్పుపట్టిన ఒవైసీ



**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం తలపెట్టిన అఖిలపక్ష భేటీ**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణ యించిన విషయం విదితమే. అయితే, ఈ సమా వేశానికి ఎంపిక చేసిన కొన్ని పార్టీలనే ఆహ్వానిం చాలన్న కేంద్రం

2

### హవాలా వ్యాపారులపై
## ఈడీ దాడుల కలకలం



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో సారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ

2

### హైదరాబాద్ మెట్రో ఎండీకి
## హైకోర్టు నోటీసులు!



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై కొన్నాళ్లుగా తీవ్ర దుమారం రేగుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్, సినిమా యాక్టర్‌పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. పలువురి యాక్టర్స్‌పై కేసులు కూడా నమోదు చేసింది. బెట్టింగ్

2

## తెలంగాణను ప్రపంచానికి చూపిద్దాం!



2

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ వేదికగా జరగనున్న ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటే ఓ గొప్ప వేదికగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలు జరిగే సమయంలో పర్యాటక శాఖతో కలిసి ప్రత్యేక

### సిమ్లా ఒప్పందాన్ని
### సస్పెండ్ చేసిన పాకిస్థాన్..




తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య దశాబ్దాల నాటి ద్వైపాక్షిక సంబంధాలను నిర్వచించిన చారిత్రక సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పాకిస్థాన్ గురువారం సంచలన ప్రకటన చేసింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్

2

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

తొలిఅడుగు, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని భూదాన్ భూములకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ భూముల్లో అక్రమాలు జరిగాయని, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్ పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ

2



## హైదరాబాద్‌లో హైఅలర్ట్



తొలిఅడుగు, హైదరాబాద్ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్య

2

## మోదీ పాలనలో సేఫ్ గా ఉంటుందని భావించాం



మొదటిపేజీ తరువాయి

మధుసూదన్ భార్య తెలిపిన వివరాల ప్రకారం... వారు మూడు కుటుంబాలకు చెందిన పది మంది పహల్గాం విహారయాత్రకు వెళ్లారు. స్థానికంగా 'మినీ స్విట్జర్లాండ్'గా పిలిచే ప్రాంతానికి గుర్రాలపై వెళ్లి, భోజనం చేశారు. మధుసూదన్, ఆయన భార్య ఇద్దరూ భోజనం ముగించుకుని బయటకు వచ్చిన కొద్దిసేపటికే కాల్పుల శబ్దాలు వినిపించాయి. భయంతో వారు పరుగులు తీస్తుండగా, శాలువాలు అమ్మే కొందరు స్థానికులు వారిని అడ్డుకొని, అవి కేవలం కశ్మీరీ వార్షికోత్సవ వేడుకల శబ్దాలని, భయపడాల్సిన పనిలేదని చెప్పి తప్పుదోవ పట్టించినట్లు ఆమె తెలిపారు. "మేము పరిగెడుతుంటే వాళ్ళు మమ్మల్ని మిస్‌గైడ్ చేస్తూ.. అది కేవలం వేడుకలని, ఇక్కడే ఉండండి అన్నారు" అని ఆమె పేర్కొన్నారు. అయితే, అక్కడే ఉన్న ఒక హోటల్ యజమాని మాత్రం ప్రమాదాన్ని పసిగట్టి, తమ పిల్లలను, ఇతరులను వెంటనే పారిపోవాలని హెచ్చరించినట్లు చెప్పారు. హోటల్ యజమాని హెచ్చరికతో పిల్లలు, కొందరు ముందుగానే పారిపోయారని, కానీ తాము పారిపోయేలోపే ఉగ్రవాదులు కాల్పులు జరుపుతూ దగ్గరకు వచ్చారని మధుసూదన్ భార్య వివరించారు. ఆ సమయంలో తన భర్త, "మనమిద్దరం ఇక్కడే పడుకుందాం, నువ్వు తల ఎత్తవద్దు" అని చెప్పినట్లు ఆమె గుర్తుచేసుకున్నారు. ఇద్దరూ చేతులు పట్టుకుని నేలపై పడుకుని ఉండగా, ఎవరో నడుచుకుంటూ వచ్చిన శబ్దం వినిపించిందని, వెంటనే ఒక పెద్ద పేలుడు శబ్దం (కాల్పుల శబ్దం) వినిపించిందని తెలిపారు. "ఆ షాట్‌కు ముందు 'హిందూయే? ముస్లిమే?' అని రెండు సార్లు అడిగారు. మేము ఏమీ స్పందించలేదు. వెంటనే షాట్ సౌండ్ వినిపించింది. నేను లేచి చూసేసరికి ఆయన ముఖం మొత్తం రక్తంతో నిండిపోయింది" అని చెబుతూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. తన దుస్తులు కూడా రక్తంతో తడిసిపోయాయని, ఆ షాట్ తమవైపే జరిగిందని అప్పుడు అర్థమైందని ఆమె వాపోయారు.

## భారత్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్లు అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి

కార్యాలయాల్లో సిబ్బందిని 55 నుంచి 30కి కుదించాలని నిర్ణయించింది. భారత్ ఇలా వెనువెంటనే కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ అతలాకుతలం అయిపోయింది. ప్రస్తుతం మార్కెట్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలు ఆ దేశ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. భారత్ తీసుకున్న నిర్ణయాలతో పాక్ స్టాక్ మార్కెట్లు కుదేల్ అయిపోయాయి. గురువారం ఉదయం మార్కెట్ స్టార్ట్ అయిన 5 నిమిషాలకే భారీ నష్టాలను చూసింది. మార్కెట్ స్టార్ట్ అయినప్పటి నుంచి మార్కెట్ సూచీలు భారీగా పతనం అయ్యాయి. బెంచ్ మార్క్ ఇండెక్స్ కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 2.12 శాతం మేర పడిపోయింది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఇన్వెస్టర్లు వెనక్కి తగ్గడంతో కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ దాదాపు 2,485 పాయింట్లు క్షీణించి 114,740.29కి చేరుకుంది.

## ఖాళీ అవుతున్న కశ్మీరం

మొదటిపేజీ తరువాయి

చేశాయని వివరించారు. మరోవైపు త్వరలో కశ్మీర్‌లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నవారు.. తమ ప్రయాణ టికెట్లు, హోటల్ బుకింగ్స్ వంటివి రద్దు చేసుకుంటున్నారు. ఉగ్రదాడి జరిగాక ఒక్క రోజులోనే జమ్మూకశ్మీర్‌కు 90 శాతం బుకింగ్స్ రద్దయినట్టు ఢిల్లీలోని ట్రావెల్స్ సంస్థలు చెబుతున్నాయి. మిగతావారు కూడా రద్దు చేయాలని కోరుతున్నారని ఢిల్లీ కన్నాట్‌ప్లేసలోని స్వాన్ ట్రావెలర్స్ సంస్థ నిర్వాహకుడు గౌరవ్ రాఠీ పేర్కొన్నారు. జమ్మూకు, వైష్ణోదేవి ఆలయం వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా పర్యాటకులు భయపడుతున్నారని స్వస్తిక్ ట్రావెల్స్ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఇక జమ్మూకశ్మీర్‌కు సంబంధించి ఎలాంటి కొత్త బుకింగ్స్ తీసుకోవద్దని శ్రీనగర్ ట్రావెల్ అసోసియేషన్ నుంచి సమాచారం వచ్చిందని ఏజే టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రతినిధి వెల్లడించారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టిన ఒవైసీ

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెం టులో ప్రాతినిధ్యం ఉన్న అన్ని రాజకీయ పార్టీలనూ ఈ సమావేశానికి పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై తాను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో నిన్న రాత్రి ఫోన్‌లో మాట్లాడానని ఒవైసీ తెలిపారు. ఐదు నుంచి పది మంది లోక్ సభ సభ్యులున్న పార్టీలనే సమావేశానికి ఆహ్వానించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కేంద్ర మంత్రి తనతో చెప్పారని పేర్కొన్నారు. తక్కువ మంది ఎంపీలున్న పార్టీలను ఎందుకు పిలవడం లేదని తాను ప్రశ్నించగా, అందరినీ ఆహ్వానిస్తే సమావేశానికి ఎక్కువ సమయం పడుతుందని మంత్రి సమాధానమిచ్చారని ఒవైసీ

# ఎక్కడున్నా వదిలిపెట్టను

మొదటిపేజీ తరువాయి

చేశారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడిని కేవలం కొందరు వ్యక్తులపై జరిగిన దాడిగా కాకుండా, యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుక కుట్ర పన్నిన వారికి వారి ఊహకు కూడా అందని శిక్ష పడుతుంది. శిక్ష పడి తీరుతుంది. ఉగ్రవాదుల మిగిలిన మూలాలను కూడా మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది," అని ఆయన ఉద్ఘాటించారు. అమాయక ప్రజలను అతి కిరాతకంగా చంపిన ముష్కరులు ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని శిక్షించి తీరుతామని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్ప శక్తి ఉగ్రవాదుల వెన్ను విరుస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి భారతీయుడిలో ఈ దాడి పట్ల తీవ్ర బాధ, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశం దృఢ సంకల్పంతో ఉందని, ఉగ్రవాద చర్యల ద్వారా దేశ ఐక్యతా స్ఫూర్తిని దెబ్బతీయలేరని ఆయన అన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ, భారత్‌కు అండగా నిలిచిన అంతర్జాతీయ సమాజానికి, వివిధ దేశాల నాయకులకు ప్రధానమంత్రి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెనకడుగు వేయదని, న్యాయం జరిగేలా చూస్తామని ప్రపంచానికి సందేశం ఇచ్చారు. "భారతదేశం ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను



గుర్తించి, వెంటాడి శిక్షిస్తుంది," అని బిహార్ వేదికగా ప్రధాని స్పష్టం చేశారు. అంతకుముందు, బిహార్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, దేశ వేగవంతమైన అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని ప్రధాని నొక్కి చెప్పారు. 'వికసిత భారత్' లక్ష్య సాధనకు 'వికసిత బిహార్' నిర్మాణం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

## హైదరాబాద్ మెట్రో ఎండీకి హైకోర్టు నోటీసులు!

మొదటిపేజీ తరువాయి

యాప్స్ ప్రమోషన్స్‌పై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలైంది. మెట్రోలో బెట్టింగ్ ప్రమోషన్స్ చేయడంపై అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. అడ్వకేట్ నాగూర్ బాబు దాఖలు చేసిన పిల్‌పై విచారణ తెలంగాణ హైకోర్టు చేపట్టింది. ఈ మేరకు అడ్వకేట్ నాగూర్ బాబు కోర్టుకు తన వాదనలు విపించారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని పిల్‌లో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. హెచ్ఎంఆర్ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్లు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు. రాష్ట్రంలో తెలంగాణ గేమింగ్ అమండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని అడ్వకేట్ నాగూర్ బాబు కోర్టుకు తెలిపారు. మరోవైపు మెట్రో రైళ్లలో 2022 తర్వాత బెట్టింగ్ యాప్ ప్రకటనలు ప్రదర్శించలేదని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని కోరారు. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీసులు జారీ చేసింది.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు.

# తెలంగాణను ప్రపంచానికి చూపిద్దాం!

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు చేస్తోంది. మే 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీలు జరగనుండగా మే 18న హైదరాబాద్‌లోని సచివాలయం, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో నైట్ కార్నివాల్ నిర్వహించనుంది. అలాగే, తెలంగాణ గ్రోత్ స్టోరీ పేరిట రూపొందించిన ప్రత్యేక వీడియోను ఆ రోజు సాయంత్రం 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ విధానంలో సచివాలయంపై ప్రదర్శించనున్నారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో ఎక్కడ నుంచి చూసినా ఈ ప్రదర్శన కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

నాటి నుంచి నేటి వరకు తెలంగాణ చరిత్రలో ముఖ్య విషయాలు, రాష్ట్ర ప్రగతి, అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ప్రముఖ ప్రాంతాలు, వాటి విశేషాలు తెలంగాణ గ్రోత్ స్టోరీలో ఉండనున్నాయి. అలాగే, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, ఇతర దేశాల నుంచి ఇప్పటికే వచ్చిన పెట్టుబడుల వివరాలు కూడా ఉండే అవకాశం ఉంది. దీంతో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే సుందరీమణులు, 140 దేశాలకు

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని స్పష్టం చేసింది. ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వంతో పాటు ఈడీ, సీబీఐ, పిటిషన్‌లో పేర్కొన్న అధికారులు, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. మహేశ్ అనే వ్యక్తి ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. నాగారం గ్రామంలోని భూదాన్ భూములను కొందరు ఉన్నతాధికారులు తమ పలుకుబడిని ఉపయోగించి, చట్టవిరుద్ధంగా బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి కుటుంబసభ్యులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ జరిపింది.

పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వానికి, భూదాన్ బోర్డుకు గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు తేలాలంటే సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి, ఈ అంశంపై సమగ్ర విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. దర్యాప్తు జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు.




తక్షణమే వివాదాస్పద భూములపై ఎలాంటి క్రయవిక్రయాలు గానీ, ఇతర లావాదేవీలు గానీ చేపట్టరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ 26వ తేదీకి వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో హైఅలర్ట్

ంలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో హైఅలర్ట్ విధించారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు రాష్ట్ర పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంతో పాటు దాని తీర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసినట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ దాడి అనంతరం మహారాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది. సముద్ర మార్గంలో నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని ముంబై పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ముంబై తీర ప్రాంతంలో భద్రతను పెంచారు.



# దర్గా స్కూల్ ప్రధానోపాధ్యాయున్ని వెంటనే అరెస్టు చేయాలి

**– మాదాపూర్ డిసిపికి వినతి పత్రం**

**– కె వి పి ఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్**





తొలిఅడుగు, మాదాపూర్ : శేరిలింగంపల్లి మండల పరిధిలోని దర్గా హై స్కూల్ హెడ్మాస్టర్ ఎస్.కె తాజ్ బాబును వెంటనే అరెస్టు చేయాలని కె వి పి ఎస్ శేర్లింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో బాధితురాలతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ మాట్లాడుతూ ... శేర్లింగంపల్లి మండలం పరిధిలోని దర్గా హైస్కూల్లో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న ఎస్ కే తాజ్ బాబు ప్రైమరీ స్కూల్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న లక్ష్మి అనే మహిళను లైంగికంగా, కులం పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని తమ సంఘం ఆధ్వర్యంలో డిసిపి దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుక వెళ్లడం జరిగిందని తెలిపారు. గత నెల 28న రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు హెడ్మాస్టర్ ను అరెస్టు చేయకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరామని తెలిపారు.

డిసిపి వినీత్ వెంటనే స్పందించి ఏసిపి శ్రీకాంత్ ను పిలిచి ఈ కేసును త్వరగా సాల్వ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు లక్ష్మి , కెవిపిఎస్ శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక కిడ్నాప్ కేసులో ఐదుగురి అరెస్టు

చాంద్రాయణగుట్ట, తొలిఅడుగు,: ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి విక్రయించిన ఐదుగురు సభ్యుల ముఠాను చాంద్రాయణగుట్ట పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. వీరి వద్ద నుంచి బాలికను సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. గురువారం చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్లో తూర్పు దక్షిణ మండల డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాశ్, ఏసీపీ మనోజ్‌కుమార్, సీఐ గురునాథ్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. పాతబస్తీ సలీంనగర్‌లో నివసించే సయ్యద్ జావిద్ పాషా(51), శాయిస్త పర్వీన్(40)భార్యాభర్తలు. వీరు ఈనెల 20వ తేదీన చాంద్రాయణ గుట్ట భ్రమరాంబ వయసు సమీపంలో బాలిక(5)ను కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లారు. ఈ బాలికను ఉప్పల్‌లో నివసించే పర్వీన్ రూ.లక్ష 30వేలకు విక్రయించారు. బాలిక కిడ్నాప్‌పై ఫిర్యాదు అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా గురువారం కిడ్నాప్‌నకు పాల్పడ్డ జావీద్, శాయిస్త పర్వీన్ దంపతులను పట్టుకున్నారు. వీరు ఇచ్చిన సమాచారంతో పాపను కొనుగోలు చేసిన పర్వీను, పాపను అమ్మడంలో పాలుపంచుకున్న సుజాత, రాజేంద్రప్రసాద్‌ను కూడా పట్టుకున్నారు. సుజాత రాజేంద్రప్రసాద్‌లు ముంబైలో కూడా చిన్న పిల్లల విక్రయంలో జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఐదుగురిని పట్టుకున్న పోలీసులు, వీరి వద్ద నుంచి బాలికను సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు కేసు దర్యాప్తులో ఉంది. కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను డీసీపీ అభినందించారు.

# మియాపూర్ అమరవీరుల ఆశయాలకు కొనసాగిస్తూ దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం



– మైదం శెట్టి రమేష్

తొలిఅడుగు, మియాపూర్ : – అమరజీవుల వారోత్సవ సభ ఎం సిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో పోగుల ఆగయ్య నగర్ లో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన కామ్రేడ్ పోగుల ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ ... ఎంసిపి ఐ (యు) వ్యవస్థాపక నేతల్లో ఒకరిగా వరంగల్లు పీడిత ప్రజల ఉద్యమాలలో ముందుండి ఉద్యమాలు నిర్మిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు ఉద్యమ నేతగా పనిచేస్తూ భూస్వామ్య నరహంతక గుండాలకు సింహ స్వప్నమైన కామ్రేడ్ పోగుల ఆగయ్య గారు నరహంతకుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయి 32 సంవత్సరాలు అవుతుందని అన్నారు. ఎం సిపిఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా మహిళా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మద్ది కాయల లక్ష్మక్క, ఓంకార్ సహచరినిగా కార్యకర్తలను కడుపులో పెట్టుకొని అమ్మలకు అమ్మగా నీ త్యాగం నేటితరాలకు ఆదర్శమన్నారు. వరంగల్ జిల్లాలో నరహంతకుల చేతుల్లో 159 మంది కార్యకర్తలను బలి తీసుకున్నారని అన్నారు. ఎంసీపీ ఐ (యు) నాయకత్వంలో ప్రతీ కార్యకర్త ఎర్రజెండా అని ఎత్తుకొని ముందుకు సాగాలని అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమాలు నిర్మాణం చేయాలన్నారు. యం సి పి ఐ (యు) పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి పి భాగ్యమ్మ,కర్ర దానయ్య,పార్టీ నాయకులు బి శంకర్,మహిళా సంఘం నాయకులు జి శివాని, వి అనిత, సుల్తానా బేగం, అమీనా బేగం,శ్రీలత, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఎం రిలే నిరాహార దీక్షలు 89వ రోజు





తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 24 : రాగల్ల అంజయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు గురువారం 89 వ రోజు భవన నిర్మాణ కార్మిక సంఘం జనగాం పట్టణ కార్యదర్శి రాగల్ల అంజయ్య దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఇప్పటికైనా ఎంపీ మరియు అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలి ఇక్కడున్న మహిళలందరినీ ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో హోటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు కాబట్టి వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రజానాట్యమండలి కళాకారుల సంగం నుండి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఈక్కడ అండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్

దీక్షలు కూర్చున్నవారు

వేముల మల్లికా పసలాది ఎల్లమ్మ తాండ్ర భాస్కర్ ముమ్మాడి రమాదేవి బొద్దుల స్రవంతి సంఘ సంఘ బత్తుల కోటయ్య ఎనగందులో రమ రాగల్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తరలి రావాలి...

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, శ్రీ నుతన గౌడ సంఘం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్**



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 24 : ఈ నెల 27వ వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని, విద్యార్థి, యువజన విభాగం, గౌడ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,శ్రీ నుతన గౌడ సంఘం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.వరంగల్ లో నిర్వహించే సభకి విద్యార్థి. యువజన విభాగం, గౌడ సంఘం నాయకులు, అన్ని రంగాల నాయకులు, నేతలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలన తెలంగాణ రాష్ట్రా నికి శాపంగా మారిందని ఆయన విమ ర్శించారు. ప్రజలకు, విద్యార్థులకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

# రాబర్ట్ వాద్రా వ్యాఖ్యలు అర్దరహితం...

**- కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది..**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్..**



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి ఏప్రిల్ 24 : ఎండపెల్లి :- బిజెపి పాలనలో హిందువులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన ముస్లింలు బలహీనులు కావడం వల్లనే జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడి చేశారని రాబార్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు యావత్ ప్రపంచం నివ్వెర పోయేలా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు విమర్శించారు.ఎండపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం అంటేనే హిందువుల దేశమని అందుకే దీనిని హిందుస్థాన్ అంటారని అన్నారు. దేశంలో ప్రధాన హిందూ ఆలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండోమెంట్ పరిధిలోకి తీసుకొచ్చి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని మౌల్వీలకు,పాస్టర్లకు జీతాలుగా ఇస్తుందని అన్నారు. లౌకిక దేశం అని చెప్పే కాంగ్రెస్ పార్టీ ఎండోమెంట్ పరిధిలోకి మసీదులను చర్చిలను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రపంచంలో 200 దేశాలకు పైగా ఉంటే అందులో 57 దేశాలు ముస్లిం దేశాలని ఒక్క భారతదేశం తప్ప మిగతా దేశాలు క్రైస్తవ దేశాలని అలాంటప్పుడు హిందువులకు ఉన్న ఒకే ఒక దేశంలో రక్షణ కరువై శరణార్థులుగా మారితే ఏ దేశంలో బతకాలో రాబర్ట్ వాద్రా సమాధానం చెప్పాలన్నారు. 1975 సంవత్సరంలో ఎమర్జెన్సీ ప్రకటించి పార్లమెంటు తలుపులు మూయించి లౌకిక వాదం అనే పదాన్ని బలవంతంగ రాజ్యాంగంలో చొప్పించి భారత దేశ అస్తిత్వం మీద కాంగ్రెస్ దాడి చేపిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో అత్యధిక సార్లు రాజ్యాంగ సవరణ చేసి నేడు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పేరిట రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరగడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు లేద అని ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాంలో ఏడు రాష్ట్రాలలో హిందువులను మైనారిటీలుగా చేసిందని రాజీవ్ గాంధీ హయాంలో 35 లక్షల మంది హిందువులు శరణార్థులుగా మరి ఢిల్లీ పురవీధుల్లో అన్నమో రామచంద్ర అంటూ బిక్కుబిక్కు మని గడిపిన రోజులు గుర్తు చేసుకొవాలని అన్నారు.రాబర్ట్ చేసిన వ్యాఖ్యల వల్ల కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని గుర్తింపు కార్డులు చూసి సంతృప్తి చెందక హిందువుల ప్రైవేట్ పార్టులు తనిఖీ చేసి చంపిన దుర్ఘటనను ఖండించాల్సింది పోయి ఉగ్రవాదులకు మద్దతుగా మాట్లాడడం పాకిస్తాన్ ను ప్రేమించడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని దుయ్యబట్టారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు జిల్లా నాయకులు తీగుల్ల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సీనియర్ సివిల్ జడ్జిగా స్వాతి రెడ్డి బాధ్యతల స్వీకరణ..


సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు మరియు నూతన కమిటీ మెంబర్లు..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : సిద్దిపేట నుండి షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీపై వచ్చిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి అంతారం నరసింహ, కోశాధికారి లింగం గౌడ్, లైబ్రరీ సెక్రెటరీ బొమ్మ గళ్ళ రమేష్, స్పోర్ట్స్ సెక్రటరీ రహమత్, లేడీ సెక్రటరీ జయమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లైన పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్, ఎం.విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ లు ఆమెకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నరేంద్రనాథ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 24 : వెల్గటూర్ మండల కేంద్రంలోని వీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న అశోక్ జ్యోస్నల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు మాజీ ఎంపీపి శ్రీనివాస్ రావు మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జన్మదిమ వేడుకలు



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 24 : జనసమితి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి , ప్రముఖ సీనియర్ న్యాయవాది "ముక్కెర రాజు"జన్మదిన వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు లి హుజురాబాద్ నియోజకవర్గం లో ని హుజురాబాద్ పట్టణంలో జనసమితి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి , ప్రముఖ సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు జన్మదినం సందర్బంగా హుజురాబాద్ న్యాయవాదులు , జనసమితి పార్టీ మహిళలు , నాయకులూ , యూవనాయకులు ముక్కెర రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేసారు , ఈ కార్యక్రంలో పార్టీ నాయకులు పుర ప్రముఖులు ,శ్రేయోభిలాషులు ,మాట్లాడుతూ ముక్కెర రాజు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండి ప్రజా సేవలో వుంటూ ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు ఈ కార్యక్రంలో లక్ష్మణమూర్తి , గోస్కుల శ్రీనివాస్ , శ్రీనివాస్ , గోపగోని సాయి రామ్ , అశోక్ , వీరు , అఖిల్ ,తిరుపతి మరియు పార్టీ యూవ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

# నిద్ర మత్తులో వున్నా జమ్మికుంట పోలీస్ అధికారులు

- నిత్యం జమ్మికుంట పట్టణంలో రోడ్డుప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని జమ్మికుంట సీఐ
- గత పదిరోజుల నుండి రోడ్డు ప్రమాదాలతో దాదాపు 5 గురు మృత్యువాత పడ్డారు
- జమ్మికుంట నుంచి హుజురాబాద్ వెళ్లే 4 లైన్ల హైవే రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న మురుగ వేబ్రిడ్జ్
- ఎవ్వరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు వాహనాలను రోడ్లపై పెట్టడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలను కోల్పోతున్నారు
- మరి పోలీస్ లకు నిద్రమత్తు వదిలి ఇలా రోడ్లపైన ఎదేచ్చగా వాహనాలను నిలిపిన మురుగన్ వేబ్రిడ్జ్ వారిపై చెర్యలు తీసుకొంటారో ?
- అమాయక జనల ప్రాణాలను కాపాడుతారో ?


తొలిఅడుగు ప్రత్యేక కథనం











తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 24 : జమ్మికుంట నుంచి హుజురాబాద్ 4 లైన్ల రోడ్ల పైన నిత్యం ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి జమ్మికుంట %న్యా% పెట్రోల్ పంప్ నుంచి లారీ అసోసియేషన్ వరకు రోడ్ల పైనే భారీ వాహనాలను నిలుపుతూ అమాయక ప్రయాణికులకు ప్రమాదం జరుగుటకు కారణం అవుతున్నారు కానీ జమ్మికుంట పోలీస్ లు మాత్రం పట్టించుకోకుండా నిద్రమత్తులో వుంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు . గత పదిరోజుల నుంచి జమ్మికుంట పట్టణంలో రోజుకొక రోడ్డు ప్రమాదాలతో ప్రయాణికులు పట్టాన ప్రజలు భయాందోళనకు గురౌవుతున్నారు . ఈ రోజు జమ్మికుంట పట్టణంలో హుజురాబాద్ 4లైన్ల రోడ్డు లో మీరుగాన్ మిల్ వారికీ సంబంధించిన మురుగన్ వేబ్రిడ్జ్ ( ధర్మ కంట ) రోడ్ల పైన ఎదేచ్చగా ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న వాళ్ళు మాత్రం ఏమాత్రం భయపడకుండా వాహనాలను నిలిపి కంట ను నిర్వహిస్తున్నారు దీన్ని వాళ్ళ నిత్యం ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడటం మరియు ప్రమాదాలు జరగడానికి కారణం అవుతున్నారు కానీ జమ్మికుంట పోలీస్ వారు మాత్రం నిద్రపోతున్నారా వారి కళ్ళకు కనిపించడం లేదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# సంపాదకీయం

పొత్తుతో చిత్తయ్యేదెవరు?

గత లోక్‌సభ ఎన్నికలకు ముందు విడిపోయిన ఎఐఎడిఎంకె, బిజెపి పొత్తు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత, 2026 ప్రారంభంలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తిరిగి ఏర్పర్చుకొనేందుకు రెండు పార్టీలు ముందడుగు వేస్తున్నాయి. 2021లో అధికారాన్ని కోల్పోయినప్పటి నుండి తన ప్రాబల్యాన్ని కోల్పోతూ వస్తున్న ఎఐఎడిఎంకె డిఎంకె నేతృత్వంలోని కూటమిని అధికారం నుండి తొలగించే ప్రయత్నాలలో బిజెపితో చేతులు కలిపేందుకు సిద్ధమవుతున్నది. మరోవంక, దక్షిణాదిన వ్యాప్తి చెందేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించక పోవడంతో తమిళనాడులో బలం పెంచుకునేందుకు బిజెపి సైతం ఆత్రుతతో వ్యవహరిస్తున్నది.అయితే ఆ రెండు పార్టీలు తప్పనిసరి పరిస్థితులలో చేతులు కలుపుతున్నా ఆచరణలో పరస్పరం అవిశ్వాసంతో వ్యవహరిస్తున్నాయి. ఆయా పార్టీలలో సైతం పొత్తుకు సానుకూలమైన సంకేతాలు కనిపించడం లేదు.ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా విధానం వంటి అంశాలను దూకుడుగా లేవనెత్తడంతో పాటు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సంఘర్షణకు దిగడం ద్వారా 'తమిళ్ ప్రైడ్' ఆయుధంగా ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విధంగా రాష్ట్రరాజకీయాలపై ఆధిపత్యంతో వ్యవహరిస్తున్న డిఎంకెను ఎదుర్కొనేందుకు అవసరమైన సైద్ధాంతిక, రాజకీయ పటుత్వం ఎఐఎడిఎంకె- బిజెపి కూటమిలో కనిపించడం లేదు. బిజెపితో తిరిగి పొత్తు పెట్టుకోవడంపై ఎఐఎడిఎంకెలో అసంతృప్తి గుసగుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. చివరకు ఈ పొత్తులో కీలకంగా కనిపించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం ఒత్తిడులు ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తున్నది. ఆయన మద్దతుతోనే బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అన్నాడిఎంకెను మాత్రమే కాకుండా పార్టీలో కీలక నేతలను సైతం దూరం చేసుకున్నారని తెలుస్తోంది. పొత్తు ప్రకటన కోసం చెన్నైకి రావడానికి రెండు రోజుల ముందు కొంతమంది బిజెపి కార్యకర్తలు ఢిల్లీ వెళ్లి ఆయనను కలిసి అన్నామలైను అధ్యక్ష పదవి నుండి తొలగించాలని కోరితే ఆయన తీవ్రమైన ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు.నాయకత్వం విషయం తమకు వదిలివేసి బూత్ స్థాయిలో పార్టీ పని చూసుకోండి అంటూ మందలించి పంపించారు. నాయకులపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి రావద్దని హెచ్చరించారు. అయితే, ఎఐఎడిఎంకెతో పొత్తు కోసం ఏప్రిల్ 10న అమిత్ షా చెన్నైకి వచ్చినప్పుడు, దాని నాయకుడు ఇ కె పళనిస్వామి విమానాశ్రయంలో తనకు స్వాగతం చెప్పేందుకు రాకపోవడంతో ఖంగుతిన్నారు. ఆ రోజు సాయంత్రం అనుకున్న ఎన్‌డిఎ మీడియా సమావేశం బిజెపి సమావేశంగా మారింది. దానితో వెంటనే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి వద్దకు వెళ్లి సమాలోచనలు జరిపారు. ఆ వెంటనే అన్నామలై సైతం వెళ్లి ఆయనను కలిశారు.

అన్నాడిఎంకె- బిజెపి పొత్తులో మొదటి నుండి గురుమూర్తి కీలక భూమిక నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతనే రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం, మరుసటి రోజు మాజీ అన్నాడిఎంకె నేత నైనార్ నాగేంద్రన్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించిన తర్వాతనే పొత్తు ఖరారు చేస్తూ అమిత్ షా ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి పళనిస్వామి రావడం జరిగింది. అయితే ఆ తర్వాత తమ పొత్తు సీట్ల సర్దుబాటు వరకే అని, ఎన్నికల అనంతరం తాము ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంలో బిజెపి ఉండబోదని పళనిస్వామి ప్రకటించడం గమనార్హం. అన్నాడిఎంకెతో పొత్తు ప్రకటించిన తర్వాత ఇటీవలి సంవత్సరాలలో బిజెపి వైపు ఉన్న మాజీ ఎఐఎడిఎంకె నాయకులు, మాజీ సిఎం ఓ పన్నీర్ సెల్వం, తన సొంత పార్టీ ఎఎంఎంకెకు నాయకత్వం వహిస్తున్న టిటివి దినకరన్ వంటి వారు ఈ కూటమికి దూరంగానే కనిపిస్తున్నారు. బిజెపి- ఎఐఎడిఎంకె కూటమి అటువంటి పార్టీలను ఎన్‌డిఎ కూటమిలో ఎలా తీసుకురాగలదో చూడాలి. చెన్నైలో తమ కూటమిని ప్రకటిస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బిజెపి ఎఐఎడిఎంకె అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోదు లేదా తొలగించిన నాయకులను తిరిగి చేర్చుకోవాలని వారిని అడగదు. ఎటువంటి జోక్యం ఉండదు అని స్పష్టమైన హామీ ఇవ్వాల్సి రావడం గమనార్హం. 2016 ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేసిన బిజెపి ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. దాని 188 మంది అభ్యర్థులలో ఎనిమిది మంది తప్ప మిగిలిన వారందరూ డిపాజిట్లు కోల్పోయారు. 2.8% వద్ద, బిజెపి ఓట్ల వాటా 2011 ఎన్నికలలో పొందిన 2.2% నుండి స్వల్పంగా మాత్రమే పెరిగింది. అంతకు ముందు లోక్ సభ ఎన్నికలకు మాత్రమే పరిమితమైన ఎఐఎడిఎంకె- బిజెపి పొత్తు మొదటిసారిగా 2021లో అసెంబ్లీ ఎన్నికలకు విస్తరించింది. దానితో మొదటిసారిగా బిజెపి నాలుగు సీట్లు గెల్చుకోగలిగింది. ఆ పార్టీ రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం ఇది మూడోసారి మాత్రమే. ఎఐఎడిఎంకె సీట్ల సంఖ్య 66కు పడిపోయింది. చాలా సీట్లలో పోటీ చేసిన ఎఐఎడిఎంకె తన ఓట్ల వాటాను 33.3%కి తగ్గించుకుంది. అయితే, కేవలం 20 సీట్లలో పోటీ చేసినప్పటికీ బిజెపి ఓట్ల వాటా స్వల్పంగా 2.6%కి పడిపోయింది. సెప్టెంబర్ 2023 లో, ఎఐఎడిఎంకె నాయకత్వంపై అన్నామలై చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య సంబంధాలను తెంచుకొనే వరకు వెళ్లడంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేశాయి. డిఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా తన ఆధిపత్యాన్ని కొనసాగించడంతో వారిద్దరూ ప్రభావం చూపలేకపోయారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను అసెంబ్లీ స్థాయిలో పరిశీలిస్తే, ఒక్క సీటు కూడా గెలవలేకపోయినప్పటికీ, బిజెపి 59 సెగ్మెంట్లలో రెండవ స్థానంలో, 64 సెగ్మెంట్లలో మూడవ స్థానంలో నిలిచింది. వీటిలో, బిజెపి 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో 20 శాతం కంటే ఎక్కువ ఓట్లను, 20 సెగ్మెంట్లలో 30 శాతం కంటే ఎక్కువ ఓట్లను సాధించింది. ఆ బలంతోనే వచ్చే ఎన్నికలలో తన ఉనికిని మరింతగా పెంచుకునేందుకు బిజెపి ఉత్సాహ పడుతున్నది. తమిళ పార్టీలు తమ సైద్ధాంతిక పటుత్వం కోల్పోయాయని, దానితో ఇప్పుడు జాతీయ రాజకీయ పార్టీలకు తమిళనాడులో అనువైన వాతావరణం ఏర్పడుతున్నదని తుగ్లక్ సంపాదకుడు ఎస్ గురుమూర్తి భావిస్తున్నారు. అందుకనే అన్నాడిఎంకె- బిజెపి కూటమిని తమిళ ప్రజలు ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రీడాకారులు జయాపజయాలను సమానంగా స్వీకరించాలి..

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..
- ముగిసిన ఎంపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్..
- క్రీడాకారులకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని క్రీడలలో జయాపజయాలు సహజమని వాటిని సమానంగా తీసుకొని లక్ష్యం వైపు పయనిస్తే ఏదో ఒక రోజు విజయం తప్పకుండా వరిస్తుందని క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలోఎంపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి క్రీడాకారులకి బహుమతులను అందచేస్తూ విన్నర్ టీం మామిడిపల్లి కి 30,000 నగదును మరియు రన్నర్ టీం మొదల్లగూడకు 20000 నగదును అందచేశారు.ఈ కార్యక్రమం లో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, ఉపసర్పంచ్ లు సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ యాదగిరి రెడ్డి,వార్డ్ మెంబెర్స్,రఘుపతి రెడ్డి, వెంకటేష్ రెడ్డి ,ప్రభు,

బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,దామోదర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మొయినోదిన్, కుమ్మరి క్రిష్ణయ్య, పురుషోత్తంరెడ్డి, అశ్రఫ్,వినోద్, రాంరెడ్డి, శ్రీశ్రీనివాస్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్, క్రిష్ణ రెడ్డి,సి .ప్రభాకర్ రెడ్డి, జగన్ రెడ్డి, మధు, సతిరెడ్డి,రాజు, మనోహర్,శ్రీకాంత్, ఆర్గనైసర్స్ చిట్టీ, చందు, మజీద్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబలి శరీరానికి ఔషధంగా పనిచేస్తుంది..

- పరిగి రోడ్ లో అంబలి కేంద్రం చలివేంద్రం ఏర్పాటు..
- మంగ అశోక్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్...
- వేసవి కాలం దృష్ట దాతలు ముందుకు వచ్చి మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలి..
- అంబలి కేంద్రం ఏర్పాటు చేసిన మంగ అశోక్ ముదిరాజ్ ను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : వేసవికాలం అన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ అశోక్ ముదిరాజ్ పట్టణంలోని పరిగి రోడ్ లో అంబలి కేంద్రాన్ని మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అంబలి కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించడం జరిగింది. ఈ అంబలి కేంద్రం ఏర్పాటులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండుతున్నాయి సాధారణ ఉష్ణోగ్రతల కన్నా రెండు మూడు డిగ్రీలు ఎక్కువ నమోదు అవుతున్నాయి. దీనికి తోడు వడగాల్పులు వివిధ పనులపై గ్రామాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు సేద తీరాలంటే శీతల పానీయాలు లేదా జ్యూస్ లు తాగుతూ ఉంటారు కానీ చాలామంది ఆర్థిక స్తోమత లేనివారు ఈ అంబలి కేంద్రాలను ఆశ్రయించి అంబలి తాగి ఉపశమనం పొందుతూ ఉంటారు. ఈ వేసవికాలం ఎక్కువ ఉన్న నేపథ్యంలో అంబలి తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో చాలావరకు కంట్రోల్ లో ఉంటాయి ముఖ్యంగా రాగులు చల్లదనాన్ని ఇస్తాయి కాబట్టి ఇప్పటికి గ్రామాల్లో చాలామంది ఈ అంబలి సాగుతూ వేసవి కాలం నుండి ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఉంటారు. ఇది శరీరానికి ఒక ఔషధంగా పనిచేస్తుందన్న విషయం మనందరికీ తెలుసు ఇలాంటి మంచి పనులకు కార్యకర్తలు ముందుకు వచ్చి పట్టణంలోని ప్రతి సెంటర్లో ఏర్పాటు చేయాలని కోరారు. చాలామంది ఔత్సాహికులు నలుగురికి మంచి చేయాలన్న ఉద్దేశంతో ఈ అంబలి కేంద్రాలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఎండాకాలం ఇంకా రెండు నెలలు ఉంటుంది కాబట్టి ఈ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి మంచి కార్యక్రమానికి ఇంకా దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంతటి చక్కటి కార్యక్రమానికి ముందుకు వచ్చి ఏర్పాటుచేసిన మంగ అశోక్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకల చెన్నయ్య ముదిరాజ్, బాబర్ ఖాన్, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, ఇబ్రహీం, రఘు, అగనూరు బసవేశ్వర్, మంగ మధు ముదిరాజ్, ఖదీర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అక్రమ క్వారీ యాజమాని మనోజ్ రెడ్డి పై గుండెడు గ్రామ ప్రజల ఆగ్రహం - జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 24 : గుండెడు గ్రామం, కమలాపూర్ మండలం, హన్మకొండ జిల్లా గుండెడు గ్రామ ప్రజలు అక్రమ క్వారీ యాజమాని మనోజ్ రెడ్డి చర్యలపై మండిపడుతూ, హన్మకొండ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు అందజేశారు. ఆయన లో నడుపుతున్న అక్రమ మైనింగ్, హామీల ఉల్లంఘున, పర్యావరణ విధ్వంసం వంటి అనేక అంశాలను ప్రజలు ప్రశ్నించారు. ప్రజలు చేసిన ఆరోపణల ప్రకారం: గ్రామ దేవాలయాల కోసం రూ. 25 లక్షల సహాయాన్ని ఇవ్వాలని హామీ ఇచ్చిన మనోజ్ రెడ్డి, కేవలం రూ. 15 లక్షలకే పరిమితమయ్యాడు. క్వారీకి సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు నడుపుతూ, ప్రజల జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాడు. పర్యావరణానికి తీవ్ర హానీ జరుగుతుండగా, పంటలు, పశువులు మరియు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వాపోయారు. గ్రామస్థులు మూడు ప్రధాన డిమాండ్లు కలెక్టర్ గారికి వినతిగా తెలిపారు: 1.మనోజ్ రెడ్డి పై కఠిన విచారణ మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. 2.గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని. 3.అక్రమంగా నడుస్తున్న




# ప్రియుడితో కలిసి భర్త హత్య..

- పెట్రోల్ పోసి తగలబెట్టిన భార్య ఘాతుకం..
- కేసును చేదించిన షాద్ నగర్ పోలీసులు..
- ఇద్దరి అరెస్ట్ రిమాండ్.. ఆటో షికారు కత్తి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఇటీవల కాలంలో చాలా మంది దంపతులు ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుని పచ్చని సంసారంలో నిప్పులు పోసుకుంటున్నారు. భాగస్వామి, పిల్లలు ఉన్నా కానీ వారిని వదిలేసి అక్రమ సంబంధం పెట్టుకున్న వారితో సంతోషంగా గడపాలని దూరంగా పారిపోతున్నారు. ఇలాంటి సంఘటనలు నిత్యం ఎక్కడో చోట జరుగుతూనే ఉన్నాయి. తాజాగా రంగారెడ్డి జిల్లా ఫరఖ్ నగర్ మండల పరిధిలో సంఘటన చోటుచేసుకుంది.. అక్రమసంబంధం మోజులో కట్టుకున్న భర్తనే అతి కిరాతకంగా కాటికి పంపిందో భార్య..ఆ తరువాత ఏమీ తెలియనట్టు భర్త కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసింది..తరువాత అరెస్టయ్యింది. వివరాల్లోకి వెళితే ఫరూఖ్ నగర్ మండలం చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ముద్దునొళ్ల ఎరుకలి మౌనిక భర్త యాదయ్య నా భర్త కనబడుట లేదని ఉదయం 6 గంటలకు లేచి రోజు లాగానే తాను పనిచేసే సురేందర్ దగ్గరికి పాలు పిండడానికి అని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదనీ తన ఫోను కూడా ఇంట్లోనే పెట్టి వెళ్ళాడని గత నాలుగు రోజుల క్రితం కనబడలేదని షాద్నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది... కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు..గత వారం రోజులుగా మౌనిక మరియు అశోక్ లు పట్టణంలోని అయ్యప్ప కాలనీలో కిరాయికి ఒక రూము తీసుకుని ఉండగా వారు ఇరువురు పై అనుమానం వచ్చి తేదీ 23 నాడు ఇద్దరినీ షాద్నగర్ పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి తమదైన శైలిలో విచారించగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే కొందుర్గు మండల పరిధిలోని మహదేవ్పూర్ గ్రామానికి చెందిన ఎరుకలి మౌనికతో చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ఎరుకలి యాదయ్య తో విహహం జరిగింది.. వీరికి ఇద్దరి సంతానం.. వీరికి కూలి పని చేసుకునే జీవనం సాగిస్తున్నారని అలా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్నారు.. తన భర్త యాదయ్య రోజు మద్యం సేవించి సంసార బాధ్యతలు మార్చేవాడని ఇట్టి విషయంలో తరచూ మౌనిక తన భర్తతో గొడవపడేదని తెలిపారు..ఇదే క్రమంలో చిన్నచిల్కమర్రి గ్రామం సమీపంలో ఉన్న రాఘవేంద్ర పత్తి కంపెనీలో గత మూడు సంవత్సరాల నుంచి మౌనిక పనిచేస్తూ ఉండేది.. అదే కంపెనీలో కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ అదే కంపెనీలో ఆటో నడుపుతుండేవాడు..అలా ఆటో డ్రైవర్ అశోక్ తో పరిచయం ఏర్పడింది.. వారి పరిచయం కాస్త వారి మధ్య శరీరక సంబంధం ఏర్పడింది.అశోక్ తో తరచూ మాట్లాడుతూ తన తన భర్త పెట్టే బాధలు తనకి చెప్పుకొని బాధపడేది మౌనిక తరచూ గొడవలతో విసిగిపోయిన మౌనిక మరియు అశోకులు వారి వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఆలోచించి ఎలాగైనా సరే తన భర్తను అడ్డు తొలగిస్తే తాము సుఖ పడొచ్చు అని తను మట్టు పెట్టడానికి పథకం పన్నారు ఇద్దరు.. తేదీ 18-02-2025 నాడు సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో అశోక్ యాదయ్యని తన బాబాయ్ యొక్క ఊరు రామంజపూర్ గ్రామంలో దావత్ ఉందని యాదయ్య మౌనికలను తన





ఆటోలో తీసుకొని వెళ్ళాడు.. రాత్రి 11 గంటలకు సమయంలో గూడూరు గ్రామం పెద్ద గట్టు తాండ దాటిన తర్వాత ఒక నిర్మానుష ప్రదేశానికి తీసుకెళ్లి యాదయ్యకి అశోక్ మద్యం తాగించి అతడు మద్యం మత్తులోకి జారుకోగానే కత్తితో గొంతు కోసి హత్య చేశారు.. అక్కడే ఉన్న ఒక గుంతలో మృతిహాన్ని పడేసి పెట్రోల్ పోసి తగలబెట్టేసారు.. అక్కడి నుండి ఇద్దరు తిరిగి వచ్చేసి అశోక్ మౌనికను తన గ్రామ సమీపంలో వదిలేసి వెళ్లిపోయాడు.. వీరిద్దరూ షాద్నగర్ లోని అయ్యప్ప కాలనీ ఒక రూముకు కిరాయికి తీసుకొని ఉంటున్నారు సమాచారం తెలిసిన పోలీసులు వీరిద్దరిని అరెస్టు చేసి విచారించగా నేరం తామే చేసినట్టుగా ఒప్పుకున్నారని తెలిపారు షాద్ నగర్ పోలీసులు... కేసు చేదనలో శంషాబాద్ అడిషనల్ డీసీపీ కే. రామ్ కుమార్, షాద్నగర్ ఏసిపి శ్రీ. సిహెచ్. రంగ స్వామి ల ఆధ్వర్యంలో ఇట్టి కేసు ను తేదీ 23.04.2025 రోజు కేసు విచారణాదికారి షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్, షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జే. సుశీల మరియు హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్, సిబ్బంది నరేందర్, రాజేశ్, కరుణాకర్ ల సహకారంతో పై నేరస్తులని చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని, ఇట్టి కేసు చెదనలో చాకచక్యంగా వ్యవహరించిన షాద్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారులను అభినందించి వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలియజేశారు..

# డిగ్రీలో అడ్మిషన్లు షురూ..!

తొలిఅడుగు నిజామాబాద్ ప్రతినిధి: నగర శివారులోని నాగారంలో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ప్రక్రియ ప్రారంభించామని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ 2024- 25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ నెల 28 లోపు తమ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. డిగ్రీలో బీ జెడ్ సీ, ఎం జెడ్ సీ, ఎంపీసీఎస్, ఎంఏసీఎస్, బీబీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఒక్కో గ్రూప్ లో ఎస్సీ(01), బీసీ (01), ఓసీ (01) సీట్లు ఉంటాయని, మిగిలిన అన్నీ సీట్లు ఎస్టీలతో మాత్రమే భర్తీ చేస్తామన్నారు. ఇంటర్ మెమో, బోనఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లు సమర్పించాలన్నారు. పూర్తి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు.



- 28 వరకు చివరి గడువు
- ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్

# అహ్మదిపుర్ గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

- పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి



తొలిఅడుగు, గజ్వేల్ ఏప్రిల్ 24 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ను పూరస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏట నిర్వహిస్తారు అందులో భాగంగా గురువారం అహ్మదిపుర్ గ్రామంలో పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడంకోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించారు ఎజెండా అంశాల ఇందిరమ్మ ఇండ్లు. ఇందిరమ్మ పథకం తెలిపిన ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆ అమానవీయా ఉగ్రదాడి సిగ్గుచేటు చర్య

రెండు రోజుల క్రితం పహాల్గామ్ లొ జరిగిన క్రూరమైన ఉగ్రదాడి పై స్పందించిన మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 24 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర మాట్లాడుతూ.. ఆ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పాడు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని కాల్చిచంపడం అమానవీయమని, తమ దేశంలో ఇలాంటి అమానవీయ దాడి జరగడం తమకు సిగ్గుచేటని అతను పేర్కొన్నాడు. 'నేను ఈ అమానవీయ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా. అమాయకులు మరణించారు. ఈ దాడిని ఎట్టిపరిస్థితుల్లో సహించలేం. ఇలాంటి దాడులు మాకు సిగ్గుచేటు' అని రవికుమార్ వ్యాఖ్యానించాడు. దాడుల్లో మరణించిన వాళ్లకు ఉగ్రవాదంతోగానీ, రాజకీయాలతోగానీ ఎలాంటి సంబంధం లేదని, వాళ్లు కేవలం విహారం కోసం ఇక్కడికి వచ్చారని, అలాంటి అమాయకులను కాల్చిచంపడం దారుణమని అన్నాడు. మంగళవారం మధ్యాహ్నం జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోగల బైసరన్ లోయలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 27 మంది భారతీయులు కాగా, ఒకరు మాత్రం నేపాల్ జాతీయుడు ఉన్నాడు.పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 28 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అతి దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు.టెర్రరిస్టుల దాడులను యావత్ ప్రజానీకం ప్రజాస్వామిక వాదులందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలని కోరినారు.ఉగ్రవాదులు తమ ఉనికి కోసం ఇలాంటి హింసత్మక దాడులు చేయడం సమంజసం కాదని ఇలాంటి దృశ్చర్యలు చేయడం వలన ఎలాంటి ఫలితాలు రావని తమ అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో తెలియపరచాలని కోరినారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కేంద్రాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రెస్ మీట్

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 24 : గుండెడు గ్రామం ప్రజలపై క్వారీ యజమాని మనోజ్ రెడ్డి అరాచక పాలన – గ్రామ ప్రజల పోరాటానికి తోడుగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గుండెడు గ్రామ ప్రజలు, క్వారీ యజమాని మనోజ్ రెడ్డి అక్రమాలకు వ్యతిరేకంగా గళం విప్పారు. పర్యావరణ విధ్వంసం, మోసాలు, హక్కుల భంగానికి వ్యతిరేకంగా పాడి కౌశిక్ రెడ్డి గారు ధైర్యంగా నిలబడ్డారు.

– దేవాలయాలకు 25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చిన మనోజ్ రెడ్డి కేవలం 15 లక్షలు ఇచ్చి మిగతా డబ్బు మింగేశాడు!

– ప్రజలు %మీూ% గారిని ఆశ్రయించగా, వెంటనే స్పందించి మనోజ్ రెడ్డికి ఫోన్ చేసిన కౌశిక్ గారిని మనోజ్ అసభ్యంగా అవమానించడం దిగజారుడు చర్య!

గ్రామాన్ని నాశనం చేస్తున్న క్వారీ మాఫియా – శబ్ద కాలుష్యం, పంటల నాశనం, పశువుల హాని, ప్రజల ఆరోగ్యానికి ముప్పు!

గ్రామస్తుల ధైర్యవంతమైన ఫిర్యాదు – మనోజ్ రెడ్డి మీద పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

కౌశిక్ రెడ్డి పై దాడులు ఎందుకు?

– నాయకుడిని ఎదుర్కొనే సత్తా లేకపోవడం వల్లే విమర్శలు, దొంగ కేసులు.

– కాంగ్రెస్ పార్టీ కావాలనే అసత్య ఆరోపణలు, కుట్రలతో ముద్ర వేయాలని చూస్తోంది.

– అయినా కౌశిక్ రెడ్డి వెనుకడుగు వేయలేదు – ప్రజల కోసం పోరాడుతూనే ఉన్నారు.

మచ్చలేని నాయకుడు – ప్రజల్లోంచి వచ్చిన నాయకుడు

– తాతల పేర్లు చెప్పుకొని వచ్చినవాడు కాదు – ప్రజల చేతుల్లోంచి, వారి ఆశీర్వాదాలతో ఎన్నికైన నాయకుడు.

– ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి కేటాయించిన వ్యక్తి.

– సమస్యను విన్న వెంటనే అధికారులకు ఫోన్ చేసి, చర్యలు తీసుకునే నాయకుడు.

కౌశిక్ రెడ్డి అంటేనే దూకుడు – పనిచేసే నాయకుడు

– హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన యువనేత.

– రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన నాయకుడు – కేసీఆర్, కేటీఆర్ ల విశ్వాసాన్ని పొందిన వ్యక్తి.

– గతంలో బిజెపి నేత ఈటల రాజేందర్ ను ఓడించి గెలిచిన బలమైన నేత.

న్యాయం మరోసారి గెలిచింది – హైకోర్టు స్టే ఆర్డర్

– ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారిపై పెట్టిన తప్పుడు కేసులపై హైకోర్టు స్టే ఇచ్చినది.

– ఇది న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకానికి నిదర్శనం.

కౌశిక్ రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదు!

– నమ్మకంగా గెలిచిన నాయకుడిని విమర్శించేవారికి ప్రజలకే జవాబు చెప్పాలిసివస్తుంది.

– మీరెంత, మీ స్థాయి ఎంత కనీసం వార్డు మెంబర్ కు కూడా గెలవలేరు.

– నిన్ను చూసి నేతనా? అని ప్రజలే నవ్వుకుంటున్నారు.

బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ – ఏప్రిల్ 27న ఎల్కతుర్తి

– గులాబీ నేత కౌశిక్ రెడ్డి నేతృత్వంలో సభను అఖండ విజయవంతం చేయడమే లక్ష్యం!



– వాల్రైటింగులు, బైక్ ర్యాలీలు, జనసమీకరణకు ప్రత్యేక ప్రణాళికలు!

– కార్యకర్తల్లో నూతన ఊపిరి నింపుతున్న కౌశిక్ రెడ్డి!

కౌశిక్ రెడ్డి – కేసీఆర్ వదిలిన బాణం!

– శత్రువులు సృష్టించిన అడ్డంకులను దాటి ముందుకు సాగుతున్న యువ శక్తి!

– దూకుడే ఆయుధం – ప్రజల ప్రేమే ఆయుధం!

– నియోజకవర్గం గర్వించే నాయకుడు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి!

ఈ ప్రెస్ మీట్ లో బండ శ్రీనివాస్ ,తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, గందే శ్రీనివాస్ ,సురేందర్ రెడ్డి గారు ,పోళ్ళని సత్యనారాయణ రావు ,తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు ,కొలిపాక శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 24 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్లో గురువారం గజ్వేల్ సిఐ బి సైదా మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులలో తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రత్తగా చుసుకోవాలని పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులలో ప్రకటించడంతో పాఠశాల విద్యార్థులు ఇండ్ల వద్దనే ఉంటారని వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు సెలవులలో వాగులలో చెరువుల్లో బావుల్లో కుంటలలో ఆడుకోవడానికి ఈత నేర్చుకోవడానికి మీ పిల్లలు ఆ జాగ్రత్త గా ఎటువంటి రక్షణ సదుపాయాలు లేకుండా వెళ్ళనీయకూడదు అన్నారు సరైన ఈత రాకుండా నీళ్లలో మునిగిపోయి మృతి చెందే అవకాశం ఉందన్నారు అలాగే బైక్లు కార్లు వాహనాల మీద తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు మైనర్లకు వాహనాలను ఇస్తే తల్లిదండ్రుల మీద కేసులో నమోదు చేయడం జరుగుతుందన్నారు ఆరు బయట ఆడుకునే సమయంలో విద్యుత్ ప్రమాదాల కూడా జరుగుతున్నాయి మొబైల్ ఫోన్ ఇవ్వకూడదని మొబైల్ ద్వారా ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ సైబర్ నేరాలకు గురై అవకాశం ఉందన్నారు



నిత్యం వారి ప్రవర్తన అలవాట్లపై శ్రద్ధ వహించాలని చెడు వాస్యనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల తగిన జాగ్రత్త తీసుకోవాలని గజ్వేల్ సిఐ సైదా తెలిపారు.

# కాశ్మీర్ లో ఉగ్రవాద ఘటన ను నిరసిస్తూ జనగామ లో ముస్లిములు నిరసన




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 24 : కశ్మీర్ పహాల్గాం బైసారాన్ మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి – జమాల్ షరీఫ్ (ముస్లిం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు) జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో పచ్చటి మైదానంలో అహ్లాదము కోస వెళ్లిన పర్యాటకుల పై మంగళవారం రోజున ఉగ్రవాదులు పాసవికంగా కాల్పులు జరపడంతో పాటు అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాసికానికి నిదర్శమని ముస్లిం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు జమాల్ షరీఫ్ ఆవేదన వ్యక్తం చేసారు, అమరులకు సంఘీభావంగా గురువారం సాయంత్రం జనగామ జిల్లా కేంద్రం లోని నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ వరకు కోవత్తుల ర్యాలీ నిర్వహించారు, ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, ఇది మానవాళి పై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు కేవలం రాక్షసులే చేయగలరని దాడి చేసిన వారి పట్ల కేంద్ర ప్రభుత్వం కఠినాతి కఠినంగా వ్యవహరించే విధంగా ఉండాలని పలువురు కోరారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మసీహ్వార్ రహమాన్, జావీద్ ఎండి బాసిత్, తహేసీన్, షకీల్, రషీద్, అంకుశవాలి ,ఖలీల్, సికందర్ ,గులాం, సలీం, బాబా, జహంగీర్, యాకుబ్, అహ్మద్ , రాఫీ మతిన్, తదితరులు పాల్గొన్నారు

# జనగామ పట్టణంలోని చెరువు శిఖం భూములను పరిరక్షించి చెరువు కుంటలను ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ ఫిక్స్ చేసి హద్దులు ఏర్పాటు చేయాలి

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 24 : జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి–జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జనగామ పట్టణంలోని చెరువు శిఖరం భూములను పరిరక్షించి చెరువు కుంటలకు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ హద్దులు ఫిక్స్ చేయాలని సిపియు జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ మనసూరి కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మరియు జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఆరు చెరువుకుంటలు ఉన్నవి రంగప్ప చెరువు 32 ఎకరాలు గార్లకుంట 11: ఎకరాల 22 గుంటలు బండకుంట 7 ఎకరాలు కొత్త కుంట 6 ఎకరాల 6 గుంటలు ములోని కుంట 3 ఎకరాల 6 గుంటలుగుంటలు బతుకమ్మ కుంట 9 ఎకరాల 10 గుంటలు కలదు కుంటల చుట్టూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలోని భూములలో ఫ్లాట్లు చేసి రోడ్లు వేసి పేద మధ్య తరగతి ప్రజలకు విక్రయించి కోట్లాది రూపాయలు అక్రమంగా సబ్బు చేసుకుంటారు. ఈ చెరువు కుంటల చుట్టూ అక్రమల్లె అవుట్ వల్ల చెరువుల విస్తీర్ణ తగ్గిపోయింది ముఖ్యంగా రంగప్ప చెరువులో వెలసిన వెంచర్లోని పట్టణంలో ఇండ్లు కులగొట్టిన మట్టి మరియు తిప్పల ద్వారా మట్టిని తీసుకువచ్చి పోసి చెరువును అక్రమంగా కూర్చుంటూ వస్తున్నారు దీనివల్ల చెరువుకుంటల్లో నీటి సామర్థ్యం తగ్గిపోయి జరగా పట్నంలో నీళ్ల



కొరక ఏర్పడుతుంది అని అన్నారు చెరువు కుంటలను చికం భూములను పరిరక్షించి ఎఫ్టిఎల్ పరిధిలో అక్రమంగా వెలిసిన వెంచర్లు రాళ్లను తక్షణమే ఎఫ్ టి ఎల్ లో ఉన్నవి బఫెలో ఉన్నవి రాళ్ళను తొలగించాలని అన్నారు ముఖ్యంగా రంగప్ప చెరువును పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసి అందులో బోటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరమైనటువంటి మినీ ట్యాంక్బండ్ గా ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జనగాం పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్ శ్రీకాంత్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలము దొంగలతో జాగ్రత

- గ్రామాలలోని ప్రజలు పట్టలాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం
- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి
- ముఖ్యంగా సాయంత్రం గల్లీలలో, కాలనీలకు వచ్చే వారిపై ఒక కన్నేసి ఉంచాలి వచ్చే
- వేసవిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాం, ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. పగలు/రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నాం, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 24 : వేసవి కాలం.. పెరిగిన ఎండలు.. పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. వేసవిలో విహార యాత్రలు, తీర్థ యాత్రలు, ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

1 దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలపాలి.

2 ఊళ్లకు వెళ్ళేవారు ఇంటిని గమనించమని ఇరుగు/పొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి వెళ్లాలి.

3 సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేను సైతం/కమ్యూనిటీ, అనే కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధుల, సి.ఎస్.ఆర్ దాతల సహకారంతో జిల్లాలో ఇప్పటి వరకు 6,500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించడం జరిగింది. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.

4 కిటికీల వద్ద ఇంటి తాళాలు పెట్టి నిద్రించకూడదు.

5.ఇంటి కిటికీలను మూసివేయాలి. వాటికి ఉన్న బోల్టులు సక్రమంగా ఉన్నాయో లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి.

6 బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించకూడదు. ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండే వైపు పడుకోరాదు.

7 దుస్తుల్లో డబ్బులు పెట్టి కిటికీలకు, తలుపులకు తగిలించరాదు.

8.వేసవిలో కిటికీకు తెరిచి నిద్రిస్తుంటారు. దొంగలు కిటికీల్లోంచి నీళ్లు చల్లి బయటకు రాగానే దోచేస్తారు.

9 డాబాలు, ఆరుబయట చల్లగాలికి పడుకున్న వారి ఇళ్లలో దొంగతనాలు జరిగే అవకావాశాలు ఎక్కువగా ఉంటాయి. రాత్రి సమయాల్లో ఆరుబయట పడుకోవడం దొంగలకు తాళం ఇచ్చినట్టే అవుతుంది. వీలునంత వరకూ ఇంట్లోనే పడుకోవడం ఉత్తమం. ఇంటి ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పెంపుడు కుక్కలను సాకడం ఉత్తమం.

10 మేడపై నిద్రించే వారు ఒంటిపై నగలు వేసుకుంటే దొంగలు నగలు లాక్కెళ్లే ప్రమాదం ఉన్నందున నగలు ధరించరాదు.

11 పగటి వేళల్లో ఎక్కువగా ఇంటికి వచ్చి బంగారాన్ని మెరుగుపెడతామని చెప్పేవారిని నమ్మవద్దు.

12 ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.

13 మహిళలు బయటకు వెళ్లే సమయంలో మెడచుట్టూ కొంగు కప్పుకొని వెళ్లాలి. సాధ్యమైనంతా వరకు బంగారాన్ని ప్రదర్శించవద్దు.

14 గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.

15 ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్ పాల వారిని రావద్దని చెప్పాలి.

16 పని మనుషులను ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.

17 విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

18 తాళం చెవి ఇంటి పరిసర ప్రాంతాలలో పెట్టకూడదు.

19 అనుమానాస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదు.

21 అపార్ట్మెంట్లలో కాలనీలలో నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.

22 వేసవిలోని అమావాస్య రోజుల్లో దొంగతనాలకు ఎక్కువగా ఆస్కారం ఉంటుంది. దొంగలు ముందుగా పగటి వేళల్లో కాలినడకన, నెంబర్ లేని వాహనాలపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి.. అవకాశం ఉన్న ఇంట్లో దొంగతనాలు చేస్తారు. ఇంకా తెరిచి ఉన్న కిటికీల ద్వారా పొడవాటి కర్ర సహాయంతో ఇంట్లో ఉన్న వస్తువులను, కొక్కానికి వేసిన బట్టలు, బ్యాగులు బయటకు తీసి అందులో ఉన్న నగలు, నగదును దోచేస్తారు.

23 సాధారణ భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

24 వేసవి కాలంలో తాళం వేసిన ఇండ్లు, ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాలు, ఆటోలను దొంగలు తస్కరిస్తారు. జన సంచారంతో కూడిన బస్‌స్టేషన్‌లు, పార్కులు, గార్డెన్స్, కళాశాలలు, షాపుల ముందు నిలిపిన వాహనాలు చోరీ అవుతాయి. ఆరుబయట వాహనాలకు హాండిల్‌లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

25 శుభకార్యాల్లో బంధువుల్లా కలిసిపోయి దృష్టి మరల్చి దొంగతనాలు చేస్తారు. ఒంటరిగా వెళ్లే మహిళల మెడ నుంచి గోల్డ్ చైన్‌ను దొంగిలించడం వంటివి జరుగుతాయి. అప్రమత్తంగా ఉండాలి. బయటకు ఒంటరిగా వెళ్తున్నప్పుడు బంగారు నగలను ధరించకపోవడం ఉత్తమం. అవసరమైతే గిల్ట్ నగలను ధరించండి.

26 పగటి వేళల్లో కాలనీల్లో చిరువ్యాపారుల్లా, సేల్స్ రిప్రజెంటేటివ్‌ల్లా, అడ్రెస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తూ రెక్కీ నిర్వహిస్తారు. అనుమానాస్పద వ్యక్తులుంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు మరియు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి.

27 ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊలకు వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లాలి.

28 బ్యాగుల్లో బంగారు నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.

29 ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంట్‌ను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.

30 ఎక్కువగా శబ్ధం వచ్చే కూలర్లు వాడకూడదు. దొంగల అలికిడి వినిపించదు.

31 అనుమానాస్పద వాహనాల్లో ప్రయాణించరాదు.

32 వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలను కట్టేయాలి. ఇంట్లో ఎటువంటి శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తం కావాలి. అలసత్వం ప్రదర్శించరాదు.

33 వృద్ధులు, మహిళలు, చిన్నారులు రాత్రి వేళ ఒంటరిగా ఉండకుండా జాగ్రత్త పడాలి.

34 చిన్నారుల మెడలో ఎక్కువగా బంగారం ఉంచడం శ్రేయస్కరం కాదు.

35 అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరాతీయడం, వారి ఫోన్ నెంబర్లును, వివరాలను సేకరించాలి. దీని ద్వారా చోరీలు జరిగే అవకాశాలను నివారించవచ్చు.

36 కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

37 రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి.

38 తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ పోలీస్ సిబ్బంది యొక్క నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.

39 ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది. కాలనీలలో/గ్రామాలలో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 100 దయల్ లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ మేడమ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## పీసీసీ పరిశీలకుల నియామకం: -తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

- జగిత్యాల జిల్లా పరిశీలకులుగా వైద్యుల అంజన్ కుమార్



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి:- ఏప్రిల్ 24 : (పీసీసీ) జిల్లా పరిశీలకులను ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పీసీసీ ఆధ్యక్షుడు మహేష్ కుమార్ బుధవారం పీసీసీ సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్ జగిత్యాల జిల్లా పరిశీలకులు గా. పీసీసీ ఆధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. రానున్న సంస్థాగత ఎన్నిక లను గ్రామం కాంగ్రెస్,మండల్ కాంగ్రెస్, బ్లక్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్, పరిశీలించేందుకు ఈ నియామకాలు చేపట్టమని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు .

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ ప్రజలకు అవగాహనలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు





తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి :- ఏప్రిల్ 24 : గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవపట్నం గ్రామం లో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.

యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.

గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.